తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శుక్రవారం
26 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 328
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం

- అన్ని రంగాల్లో పాలనా వైఫల్యం
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు
- రూపాయి విలువ దారుణంగా పడిపోయినా చర్యల్లేవు
- నినాదాలతో హోరెత్తించడం తప్ప జరిగింది శూన్యం
- సూర్యాపేట సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్


తరంగాలు-సూర్యాపేట

పదేండ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి అయినా న్యాయం జరిగిందా అంటే లేదనే చెప్పాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత, పేద మహిళలపై దాడులే జరుగుతున్నాయని అన్నారు. దేశ చరిత్రలో ఏనాడు కూడా పడిపోని విధంగా రూపాయి విలువ రూ.83కి పడిపోయిందని తెలిపారు. -మిగతా 2 లో

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### -ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు?

తరంగాలు-హైదరాబాద్



ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. -మిగతా 2 లో


# బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే



- రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర
- అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారు
- బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే
- జిఎస్టీతో ప్రజలపై మోయలేని భారం
- బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్
- గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. -మిగతా 2 లో



## తెలంగాణలో ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

- రాష్ట్ర వ్యాప్తంగా 547 నామినేషన్లు దాఖలు

తరంగాలు-హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఈరోజు ఉదయం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాలకు 547 మంది అభ్యర్థులు 856 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల సంఘం విడుదల చేసింది. చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు -మిగతా 2 లో

# కాంగ్రెస్ వారసత్వపన్ను తీసుకురావాలని చూస్తోంది



- నాడు రాజీవ్ గాంధీ వారసత్వ పన్నును రద్దుచేశారు
- మతప్రాతిపదికన విభజనతో దేశాన్ని విచ్ఛిన్నం చేసింది
- నామ్‌దార్లు.. కామ్‌దార్‌లను అవమానించడం కొత్తేమీ కాదు
- వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటు విమర్శలు

తరంగాలు-మొరెనా,

కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ నాయకులు విమర్శల తీవ్రత పెంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీ చేసిన " సంపద పునర్విభజన", శామ్ పిట్రోడా చేసిన "వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటుగా స్పందిస్తున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల ర్యాలీల్లో ఈ ప్రస్తావననే ముందుకు తీసుకువస్తున్నారు. తాజాగా మరోసారి వారసత్వ పన్నుపై ప్రధాని నరేంద్రమోడీ మధ్యప్రదేశ్ మొరెనాలోని ఎన్నికల ర్యాలీలో ప్రస్తావిస్తూ, కాంగ్రెస్‌పై సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1984లో మరణించిన తర్వాత అధికారంలోకి -మిగతా 2 లో



## జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగోళ్ల సత్తా

న్యూఢిల్లీ,

జేఈఈ మెయిన్ 2024 సెషన్-2 ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్షకు హాజరైన విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి అధికారిక వెబ్‌సైట్ నుంచి స్కోర్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దాదాపు 12.57 లక్షల మంది అభ్యర్థులకు 319 -మిగతా 2 లో



## తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే

- మరోమారు ప్రధానిగా మోడీ రావాలి
- అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్
- రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా

తరంగాలు-సిద్దిపేట,

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా సిద్దిపేట లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో భాజపాని -మిగతా 2 లో



## రాజీనామా పత్రంతో నేను వస్తా.. నువ్వు వస్తావా?

- అమరవీల స్థూపం వద్దకు రా..
- రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం
- నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా!
- సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్

2 లో

## తెలంగాణలో ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

(మొదటి తరువాయి)

తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ ప్రక్రియ ముగియగా.. మొత్తం 17 స్థానాలకు గాను 600 మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు కూడా నామినేషన్ సమయం నేటితో ముగిసింది. కాగా, దీనికి 13కి పైగా నామినేషన్ల దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. దీనికి కూడా ఇవాళ చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్లు సమాచారం. రేపు నామినేషన్ల పరిశీలన, ఈనెల 29వ తేదీన ఉపసంహరణకు గడువు ఉందని అధికారులు వెల్లడించారు.

## జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగోళ్ల సత్తా

(మొదటి తరువాయి)

నగరాల్లో ఏప్రిల్ 4 నుంచి 12 వరకు ఈ పరీక్షలు జరిగాయి. దేశవ్యాప్తంగా 56 మంది 100 పర్సంటైల్ స్కోరు సాధించారు. వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులే 22 మంది దాకా ఉన్నారు. తెలంగాణ నుంచి 15 మంది, ఏపీ నుంచి ఏడుగురు విద్యార్థులు వంద పర్సంటైల్ సాధించారు. గతేడాది 43 మంది అభ్యర్థులు వంద పర్సంటైల్ సాధించారు. ఏప్రిల్ 22న జేఈఈ మెయిన్ తుది ఆన్సర్ కీ విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, ప్రకటన తేదీ కంటే ఒక రోజు ముందుగానే రిజల్ట్స్‌ను విడుదల చేసింది. హందేకర్ విదిత్, ముత్తవరపు అనూప్, వెంకట సాయి తేజ మదినేని, రెడ్డి అనిల్, రోహన్ సాయి బాబా, శ్రీయాశస్ మోహన్ కల్లూరి, కేసం చన్న బసవ రెడ్డి, మురికినాటి సాయి దివ్య తేజ రెడ్డి, రిషి శేఖర్ శుక్లా, తవ్వ దినేశ్ రెడ్డి, గంగ శ్రేయాస్, పొలిశెట్టి రితిష్ బాలాజీ, తమటం జయదేవ్ రెడ్డి, మావూరు జస్విత్, దొరిసాల శ్రీనివాస రెడ్డి చింటు సతీష్ కుమార్, షేక్ సురజ్, మకినేని జిష్ణు సాయి, తోటంశెట్టి నిఖిలేష్, అన్నరెడ్డి వెంకట తనిష్ రెడ్డి, తోట సాయి కార్తీక్, మురసాని సాయి యశ్వంత్ రెడ్డికాగా జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులను కూడా ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. దీంతో ఈ ఏడాది మొత్తం 2,50,284 అభ్యర్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధించినట్లు వెల్లడించింది. జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు సాధించిన తొలి 2.50 లక్షల మందిని మాత్రమే అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అనుమతిస్తారన్న సంగతి తెలిసిందే. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఏప్రిల్ 27 నుంచి మే 7 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. అర్హత సాధించిన వారంతా దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్మిట్ కార్డులు మే 17 నుంచి 26 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 26వ తేదీన రెండు సెషన్లలో ఈ పరీక్ష జరుగుతుంది. ఉదయం సెషన్‌లో పేపర్ 1 పరీక్ష 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌లో పేపర్ 2 పరీక్ష 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలు జూన్ 9న విడుదల అవుతాయి.

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

(మొదటి తరువాయి)

ఇప్పటికే ఆయనపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. అయిదే ఆ నోటీసులకు ప్రభాకర్ రావు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తాజాగా రెడ్ కార్నర్ తాఖీదులిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీత్ రావును పోలీసులు అరెస్టు చేసిన తర్వాత ఫ్యామిలీ ట్రిప్ పేరుతో ఆయన రాష్ట్రం విడిచిపెట్టి పోయారు. అనంతరం విదేశాలకు వెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం ఆయన అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆరు నెలల వీసాపై ప్రభాకర్‌రావు అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. కాగా, తాను క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వచ్చినట్లు ప్రభాకర్‌రావు ఇప్పటికే వెల్లడించారు. జూన్ లేదా జూలైలో హైదరాబాద్‌కు తిరిగి వస్తానని గత నెల ఓ పోలీసు ఉన్నతాధికారికి ఫోన్‌లో తెలిపిన విషయం తెలిసిందే.

## రాజీనామా పత్రంతో నేను వస్తా.. నువ్వు వస్తావా?

**-అమరవీల స్థూపం వద్దకు రా..**
**-రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం**
**-నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా!**
**-సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్**

తరంగాలు -హైదరాబాద్,

తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ రోడ్ షోలో ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని.. నువ్వు వస్తావా.. అని ప్రశ్నించారు. ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేయడం నిజమైతే, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదామన్నారు. నువ్వు చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు, స్పీకర్?కి ఇస్తారు. ఒకవేళ చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్?కు ఇస్తారని తెలిపారు. నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా అంటూ సవాల్ విసిరారు. ఉద్యమ కారులు అంటే బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులను చూస్తే ఎండ కూడా బయపడుతున్నది అంటూ తమ శక్తి, స్థాయి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ళుగా మెదక్?లో గులాబి జెండా ఎగురుతున్నది. ఇతర జెండాలేవీ ఎగురలేదని గుర్తు చేశారు. మెదక్ జిల్లా గులాబి అడ్డా. మళ్ళీ బిఆర్ఎస్ గెలువబోతున్నదని జోస్యం చెప్పారు. 10 ఎళ్ళలో కేసీఆర్ ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కేసీఆర్ వల్లనే జిల్లా అయ్యింది. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ భవనం నిర్మించబడిందని చెప్పారు. కాబట్టే నామినేషన్?కు మెదక్?కు వచ్చినట్లు తెలిపారు. మెదక్?ను ఇందిరా గాంధీ అభివృద్ధి చేసిందని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా పేగులు మెడలో వేసుకుంటా అంటున్నారు. అలా రాక్షసులు వేసుకుంటారని, సీఎం రేవంత్ తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడుతున్నారన్నారు. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు సీఎం రేవంత్?కు లేదని చెప్పారు.

# బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే

(మొదటి తరువాయి)

అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్ కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదేళ్లుగా బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతాన్ని మోదీ తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు . 2014 నుంచి మోదీ ఒక్కరే 113 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. దేశం మీద 168 లక్షల కోట్లు భారం మోపారని తెలిపారు. జీఎస్టీ పేరుతో పన్నులు విధించి కేంద్రం ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పిల్లలు వాడే పెన్సిల్ పై కూడా మోదీ జీఎస్టీ వేశారని..భక్తులమని చెప్పుకునే బీజేపీ చివరకు అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని విమర్శించారు. దానీ,అంబానీ,అమెజాన్ ల ఒత్తిడిలకు మోదీ సర్కార్ తలొగ్గిందని మండిపడ్డారు. మోదీ 10 సంవత్సరాలలో ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేశారని ఆరోపించారు. రూ.60 ఉన్న పెట్రోల్ రేటును ఇవాళ 110కి పెంచారని .. సామాన్యులు కూడా బతకలేని విధంగా నిత్యవసర ధరలు పెంచారని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ వస్తే దేశం సర్వనాశనమేనని అన్నారు. శసంపదను బీజేపీ ధనవంతులకు దోచిపెట్టిందని మండిపడ్డారు. దేశాన్ని, సంపదను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. మోదీ ప్రభుత్వం పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. . ఢిల్లీ సరిహద్దులో లక్షల మంది రైతులు 16 నెలలు ధర్నా చేశారని ఆరోపించారు. రైతులను ఆదుకుంటామని చెప్పి 3 నల్ల చట్టాలు తెచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు.

# పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం

(మొదటి తరువాయి)

అంతర్జాతీయంగా ఇదీ భారతదేశ గౌరవం.. ఇది బీజేపీ పరిపాలన ఫలితమని అన్నారు.సూర్యాపేట రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా, సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ వంటి పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చారు.. వాటి వల్ల ఏమైనా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడానికి మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. భేటీ బచావో ? బేటీ పడావో అని నినాదమిచ్చారు.. మరి ఒక్క బేటీని అయినా బచాయించారా? ఒక్క బేటీ అయినా పడాయించారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒక పార్టీ ఏమో దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుద్ది.. ఇంకో పార్టీ ఏమో ఏ ఊరికి వెళ్తే ఆ ఊరి దేవుడి మీద ఒట్లు పెట్టుకుంటుందని కేసీఆర్ విమర్శించారు. ఒకడేమో ఓట్లు.. ఒకడేమో ఒట్లు ఇదే రాష్ట్రంలో జరుగుతుందని విమర్శించారు. అద్భుతమైన యాదాద్రి దేవాలయాన్ని నిర్మించుకున్నాం.. కానీ ఏనాడైనా దాన్ని ఓట్ల కోసం వాడుకున్నామా? అని ప్రశ్నించారు. ఒకడొచ్చి బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అని కొంతమంది అంటున్నారని.. కానీ భువనగిరిలో ఏం జరిగిందని గుర్తుచేశారు. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయిపోయి.. బీఆర్ఎస్ చైర్మన్‌ను దించేశారని అప్పుడు కాంగ్రెస్ నుంచి చైర్మన్, బీజేపీ నుంచి వైఎస్ చైర్మన్ అయ్యారని చెప్పారు. మరి ఎవరికి ఎవరు బీ టీమ్ అని ప్రశ్నించారు. ఇవాళ మోదీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ పడిపోయింది.. మహిళలకు రక్షణ లేదు.. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుంది.. ఇలా అనేక సమస్యలు ఉంటే, అదేమీ లేదన్నట్టుగా.. అక్షింతలు కలపాలి, తీర్థం పుచ్చుకోవాలి, ప్రసాదం తినాలి, ఊరేగింపులు తీయాలి అన్నట్టుగా బీజేపీ తీరు ఉందని విమర్శించారు. ఈ అక్షింతలు, ఈ పులిహోర, ఈ తీర్థాలు, కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతుందా? అని ప్రశ్నించారు. మన పొలాలకు నీళ్లను తీసుకొస్తుందా అని నిలదీశారు. ప్రతి బోర్‌కు మీటర్ పెట్టాలని.. లేదంటే నిన్ను పడగొడతా, నీ ఎమ్మెల్యేలను కొంటా అన్నట్టుగా మోదీ ప్రభుత్వం వ్యవహరించిందని కేసీఆర్ గుర్తు చేశారు. నా తలకాయ తెగిబడ్డాసరే రాష్ట్ర ప్రజలకు కరెంటు కావాలి? మీటర్ పెట్టనని స్పష్టం చేశానని చెప్పారు. ' ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే ఏమంటారు.. మేం రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని చెప్పినా కూడా మాకే ఓటేసింద్రు.. అందుకే తెల్లారి నుంచే మీటర్లు పెడతారు' అని కేసీఆర్ అన్నారు. అందుకే రైతులు ఆలోచించుకోవాలని సూచించారు. మోదీ వచ్చి రాగానే ఏడు మండలాలను తీసుకెళ్లి ఏపీకి ఇచ్చేశారని కేసీఆర్ తెలిపారు. 400 మెగావాట్ల సీలేరు ప్రాజెక్టును తీసుకెళ్లి ఆంధ్రాకు అప్పజెప్పారని మండిపడ్డారు. మోదీ లేకుండా, బీజేపీ లేకుండా ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న తెలంగాణకు బ్రహ్మాండంగా లాభం జరిగేదని అన్నారు. తెలంగాణ భారీగా నష్టపడ్డదే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వల్ల అని వ్యాఖ్యానించారు. మళ్లీ సిగ్గులేకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆనాడు తప్పిపోయి ఓటేస్తే నలుగురు ఎంపీలుగా గెలిచారు. వీళ్లు ఒక్క రూపాయి పనైనా చేశారా? ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తారని విమర్శించారు. ' మా వయసు మారిపోతుంది.. ఈ తెలంగాణ మీది.. భవిష్యత్తు మీది.. ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపేది మీరు.. పార్లమెంటులో ఏం జరుగుతుంది? ఎవరు గెలిస్తే మనకు మేలు జరుగుతుందనేది యువకులు ఆలోచించాలని' చెప్పారు

# కాంగ్రెస్ వారసత్వ పన్నుతీసుకురావాలని చూస్తోంది

(మొదటి తరువాయి)

వచ్చిన రాజీవ్ గాంధీ, మరణానంతరం ఆమె సందప ప్రభుత్వానికి వెళ్లకుండా కాపాడేందుకు వారసత్వ పన్నును రద్దు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ ఆ పన్నుని తీసుకురావాలని భావిస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ మతప్రాతిపదికన విభజనకు అంగీకరించి దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వానికి తమ డబ్బు వెళ్లకుండా రాజీవ్ గాంధీ వారసత్వ పన్నుని రద్దు చేశారని అన్నారు.కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్ శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఇండియాలో కూడా తీసుకురావాలని కోరాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదం అయ్యాయి. ప్రజల సంపదను లాక్కునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని మోడీ ఓటర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు రాహుల్ గాంధీ ఇటీవల సంపద సర్వే చేస్తాని, సంపద పునర్విభజన చేస్తామని చెప్పడం కూడా వివాదాస్పదంగా మారింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాజస్థాన్ బన్స్వారాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. " కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన సంపదను చొరబాటుదారులు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి పంచాలని చూస్తోంది"అని ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ దేశ వనరులపై ముస్లింలకు తొలిహక్కు ఉందనే వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు. కాంగ్రెస్ మన తల్లులు, సోదరీమణులు మంగళసూత్రాలను, బంగారాన్ని లాక్కోవాలని చూస్తోందని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్ కోటాలో ముస్లిం కోటా వర్తింపచేస్తున్నట్లు ప్రకటించడం మరో వివాదాన్ని రాజేసింది. మతప్రాతిపదిక రిజర్వేషన్లను రాజ్యాంగం ఆమోదించదని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం దీనికి వ్యతిరేకమని, ఇలా కాంగ్రెస్ దొడ్డిదారిన ముస్లిం కోటా తీసుకురావడం బాబాసాహెబ్‌కి వెన్నుపోటు పొడవడమే అని ప్రధాని ఆరోపించారు. రాహుల్ గాంధీ తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కుల గణన గురించి మాట్లాడినప్పుడు మోదీ కులం లేదు.. అంటారని.. మీరు ఎలా ఉన్నారు?..అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ తరుణంలో తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ స్పందించారు. తనపై కాంగ్రెస్ "షెహజాదా" రాహుల్ గాంధీ చేసిన అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ప్రజలు కలత చెందవద్దని, కోపగించవద్దని అభ్యర్థిస్తున్నానన్నారు. తాము "కామ్‌దార్" (పనివంతులు).. అతనికి "నామ్‌దార్" (పేరు కలిగిన వారు) అనే పేరు ఉంది.. "నామ్‌దార్లు" సంవత్సరాలుగా "కామ్‌దార్‌లను" అవమానించడం కొత్తేమీ కాదు.. కాబట్టి ప్రజలు అతనిపై స్పందించి సమయం వృధా చేసుకోకుండా ముందుకు సాగాలి.

# తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే

(మొదటి తరువాయి)

గెలిపించాలని కోరారు. తెలంగాణలో కనీసం 12 సీట్లు గెలవాలని, మెదక్ భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'భాజపా విశాల జన సభ'లో ప్రసంగించిన ఆయన తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో భాజపాను గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. భాజపా అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం అని అమిత్‌షా అన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆందోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం, శేరిలింగంపల్లి పరిధిలోని ఐటీ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# బిజెపి బీఆర్ఎస్ లను
# ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

-అత్యధిక మెజార్టీతో బలరాం నాయక్ ను గెలిపిస్తాం
-ఆరు గారంటీలే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తాయి



**తరంగాలు/కేసముద్రం/**
మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని తాళ్ల పూస పెల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమారపు హైదర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ను అత్యధిక మెజార్టీతో ఏ విధంగా గెలిపించుకున్నామో అంతే మెజార్టీతో ఎంపీ స్థానాన్ని గెలిపించుకోవాలని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని తెలంగాణలో బిజెపి, బీఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరని ప్రాజెక్టుల పేరుట గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని,డబల్ బెడ్ రూమ్ పేరట ప్రజలను మోసం చేసిందని, దళితులకు మూడు ఎకరాల పేరిట దళితులను మోసం చేసిందని, నిరుద్యోగ భృతి పేరుట నిరుద్యోగులను మోసం చేసిందని, రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిందని, అభివృద్ధి పేరు చెప్పి లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి నిధులను పక్కదారి మళ్లించి ఫామ్ హౌస్ లు కట్టుకున్నారని, వేల ఎకరాలు పోగేసుకున్నారని, విలాసవంతమైన భవనాలు, ఖరీదైన వాచ్ లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు, ప్రజాధనాన్ని దుర్వినియోగపరచారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఒక్క కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని ప్రజలు గమనించారని తెలిపారు. మోసాలతో విసుకెత్తిన ప్రజలు అందరూ కలిసి పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రభుత్వ పథకాలైన ఆరు గ్యారెంటీలను తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తాళ్ల పూస పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సీనియర్ నాయకులు అందరూ ఏకతాటిపై కలిసికట్టుగా కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీగా పోటీ చేసిన పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమారపు హైదర్ ఈ సందర్భంగా తెలిపారు.

# వే బ్రిడ్జ్ నిర్వాహకుల నిర్లక్ష్యం...!
## వాహనదారులకు నరకం...!

-గంటలకొద్ది వాహనాలతో రహదారులు దిగ్బంధం





**తరంగాలు/కేసముద్రం/**
కేసముద్రం మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు వాహనాల దిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి కేసముద్రం మండల కేంద్రం నుండి చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు నరకం కనిపిస్తుందని పలు వాహనదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. కేసముద్రంలోని ప్రధాన రహదారుల మీద ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు వాహనదారులు జంకుతున్నారు... ఎందుకో తెలుసా నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులు ఇప్పుడు వాహనాల దిగ్బంధంలో దర్శనమిస్తున్నాయి అది కేవలం మండల కేంద్రంలోని పలు వే బ్రిడ్జ్ కంటాల నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. వే బ్రిడ్జి కాంటాలకు వెళ్లే దారి లేక రోడ్లపైనే వాహనాలను నిలిపి రైతుల వ్యవసాయ ఉత్పత్తులను తూకాలు పెట్టించేందుకు కిలోమీటర్ల మేర వాహనాలను రోడ్లకు ఇరువైపులా నిలిపివేయడంతో అటుగా వెళ్లే ప్రయాణికులకు ఆర్టీసీ వాహనాలకు గంటల మేర రోడ్లపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది ఇదంతా కేవలం వే బ్రిడ్జి నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. రహదారులకు ఆటంకం కలిగించే వే బ్రిడ్జి కాంట యజమానులపై ఏ ఒక్క అధికారి కూడా చర్యలు చేపట్టకపోవడం వల్ల వే బ్రిడ్జి నిర్వాహకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, ఇలా ప్రధాన రహదారులను వాహన దిగ్బంధాలకు గురిచేసే విధంగా ప్రయాణికులకు ఆటంకం ఏర్పడే విధంగా ఉన్న వే బ్రిడ్జ్ కాంటాలకు పర్మిషన్లు ఎలా ఇచ్చారని వాహనదారులు మండిపడుతున్నారు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్ కూడా ఇదే పరిస్థితి నెలకొంటుందని పలువురు అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. రహదారుల వెంట టూ వీలర్ వాహనాల ను నిలిపితే ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించారని వందల రూపాయలు ఫైన్ లు రాస్తుంటారు కానీ ప్రధాన రహదారులను ఏమాత్రం సందు లేకుండా మొత్తం రహదారులు వాహనాల దిగ్బంధంలో గంటలకొద్ది చుట్టూ పక్కల గ్రామాలకు వెళ్లే వాహనదారులకు ప్రయాణికులకు ప్రతిరోజు నరకం చూపిస్తున్న వే బ్రిడ్జి నిర్వాహకుల నిర్లక్ష్యం పట్ల అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఇవి పూర్తిగా నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వాహనం కాంటా మీదికి వెళ్లే దారి తూకం జరిగాక పోయే దారి 2 వేరుగా ఉండాలని కానీ ఇక్కడ వే బ్రిడ్జిలకు ఒకటే దారి ఏర్పాటుచేసి వే బ్రిడ్జి నిర్వహిస్తున్నారని ఇది పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని ఉన్న మూడు వే బ్రిడ్జి నిర్వాహకుల తీరు ప్రజలను ఇబ్బందులకు గురి గురి చేస్తున్నాయని వాహనదారులు మండిపడుతున్నారు. ఇకనైనా ఇవే బ్రిడ్జి కంటాల నిర్వాహకుల నిర్లక్ష్యం పట్ల అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని, రహదారి గుండా వెళ్లే ప్రయాణికులకు ఆటంకం కలిగించకుండా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఏఐసీసీ కంటే తోపులు ఎవరూ లేరు

-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కోదండరెడ్డి
-జగ్గారెడ్డి, కోదండ రెడ్డి సమక్షంలో చేరికలు



**తరంగాలు-హైదరాబాద్,**
ఏఐసీసీ కంటే ఇక్కడ తోపులు ఎవరూ లేరని చేరికల సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కోదండరెడ్డి వ్యాఖ్యానించారు. ఎవరు పార్టీలో చేరినా చేర్చుకుంటామన్నారు. పార్టీకి నష్టం చేసినవాళ్ళు అయినా.. చేర్చుకోవాలని ఏఐసీసీ ఆదేశించిందన్నారు. నాయకులు ఎవరు నారాజ్ కావద్దు..కలిసి పని చేయాల్సిందే అని తెలిపారు. నాకు వ్యతిరేకంగా పని చేసిన వాళ్ళు వచ్చి చేరినా నేను అభ్యంతరం చెప్పరన్నారు. ఏఐసీసీ కంటే ఇక్కడ తోపులు ఎవరూ లేరని.. చేరికల సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కోదండరెడ్డి అన్నారు. జగ్గారెడ్డి, కోదండ రెడ్డి సమక్షంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు చేరికలు ఉంటాయన్నారు. ఎన్నికల వరకు పార్టీలో పని చేసి.. ఎన్నికల సమయంలో కొందరు బయటకు వెళ్లారన్నారు. వాళ్ళందరి విషయంలో పార్టీ తిరిగి చేర్చుకోవాలని ఏఐసీసీ, పీసీసీ కి ఆదేశించిందన్నారు బీఆర్ఎస్ నుండి ఎవరు వచ్చినా చేర్చుకోండి అని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఎవరు పార్టీలోకి రావాలని అనుకున్నా కండువా కప్పేస్తామన్నారు. కండిషన్ తో చేరికలు ఉండవన్నారు. ఎన్నికల్లో మనకు వ్యతిరేకంగా పని చేసిన వాళ్ళ తో కొంత స్థానిక నాయకులకు ఇబ్బంది ఉంటదన్నారు. నా దగ్గర నాకు వ్యతిరేకంగా కొందరు పని చేశారు.. వాళ్ళ తో ఓడిపోయిన ఎందుకు చేర్చుకోవాలని నాకు కోపం ఉంటది కానీ.. పార్టీ ఆదేశించింది కాబట్టి కండువా కప్పాల్సిందే అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐసీసీ కంటే తోపులు ఇక్కడ ఎవరు లేరన్నారు. పార్టీలో చేరినా.. వాళ్ళు కాంగ్రెస్ ఇంఛార్జి లు.. ఎమ్మెల్యేల కిందనే పని చేయాలని పార్టీ ఆదేశం అన్నారు.పార్టీలోకి చేరే వాళ్లంతా డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. జవాబుదారీగా చేరికలు ఉంటాయన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఓడిపోయినా వాళ్ళు నారాజ్ కావద్దన్నారు. మీడియాకు ఎక్కోద్దు, ఇది అధిష్టానం ఆదేశం అన్నారు. అందరూ కలిసి పని చేయాల్సిందే అన్నారు. కాంగ్రెస్ కి నిర్దిష్ట సిద్ధాంతం.. నియమాలు ఉన్నాయని కోదండ రెడ్డి అన్నారు. ప్రాంతీయ పార్టీలకు అవకాశవాదమే ఎజెండా అన్నారు. బీజేపీ కూడా రూపాంతరం చెందిందన్నారు. అద్వానీ, మోడీ వేరు వెరూ పద్దతిలో విధ్వంసం చేశారన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు.

# పోలింగ్ కేంద్రాల పై పలు సూచనలు



**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం**
మండలం లో భద్రాచలం రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటాపురం మండలము లోని పోలింగ్ కేంద్రములు నెం.30,31,33,34 ,35, 36,43 సందర్శించారు. మరియు మండల కార్యాలయము లో సెక్టార్ అధికారుల తో సమావేశం నిర్వహించి ఏయంఎఫ్ మరియు పోలింగ్ కేంద్రముల పై పలు సూచనలు ఆదేశములు జారి చేశారు. వీరితో పాటు గా స్థానిక తహశీల్దార్, సిబ్బంది ఉన్నారు.ం

# నిజాయితీ చాటుకున్న
# ఆటో డ్రైవర్ మహమ్మద్ అజీమ్



**వరంగల్ టౌన్ (తరంగాలు)**
శ్రావణి అనే మహిళ హనుమకొండ చౌరస్తా నుండి షాపింగ్ కొరకు వరంగల్ కి అజీమ్ ఆటో ఎక్కి వరంగల్ చౌరస్తాలో దిగి హడావుడిలో తన బ్యాగు ఆటోలో మర్చిపోయింది వెంటనే పోలీస్ స్టేషన్ కి మహిళా వచ్చి ఆ బ్యాగ్ లో నాలుగు తులాల బంగారం నక్లెస్ మరియు 40 వేల రూపాయల నగదు ఉందని ఏడుస్తుండగా అంతలోనే ఆటో డ్రైవర్ అజీమ్ ఆ బ్యాగ్ తో స్టేషన్ కి వచ్చి బ్యాగుతో పాటు నక్లెస్ మరియు నగదు ను అప్పగించడం జరిగింది తన గొప్ప మనస్సుని మరియు నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ అజీమ్ ని సీఐ ఇంతే జార్గంజ్ మచ్చ శివకుమార్ మరియు సిబ్బంది అభినందించారు శ్రావణి తన కృతజ్ఞతలు అజీమ్ కి తెలియజేసి వెయ్యి రూపాయలు ఆటో డ్రైవర్ కి కానుకగా ఇచ్చింది సిఐ గారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అందరూ అజీమ్ లాగే నిజాయితీగా ఎవరైనా ప్రయాణికులు తమ వస్తువులు ఆటోల మర్చిపోతే తిరిగి పోలీస్ స్టేషన్లో అప్పజెప్పాలని కోరారు

# శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు/ఇనుగుర్తి/**
ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని, ఇటీవల గత పది రోజుల క్రితం అకాల మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు చిత్రగోని సారయ్య 10 వరోజు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి సభ్యులు:: గుగులోతు దసురు నాయక్ ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ కేసముద్రం మండల ఎస్టీ సెల్ నాయకులు భుఖ్య వెంకన్న కోమటిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ యాదగిరి , కాట్రపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం జానీ తదితరులు హాజరై వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు

# మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి లో అగ్నప్రమాదం



**తరంగాల-మేడ్చల్**
కండ్లకోయ బాహ్యవలయ రహదారి సమీపంలో డిసియం వాహనంలో తరలిస్తున్న పవర్ ప్యానెల్ బోర్డు లలో మంటలు. అప్రత్తమైన డిసి ఎం డ్రైవర్ వాహనాన్ని పక్కకి ఆపి పోలీసులకు సమాచారం అందించడం తో,సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది,పోలీసులు మంటలను అదుపు చేశారు.

# ఓరుగల్లులో బిజెపి జన జాతర

-కాషాయమైన ఓరుగల్లు...
-రోడ్డు షో లో భారీగా పాల్గొన్న పార్లమెంట్ ప్రజానీకం...
-ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ దామి, ఎంపీ లక్ష్మణ్, ఈటల రాజేందర్...
-వెయ్యి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగిన రోడ్డు షో....
-మహిళలకొలటలతో,హారతులతో,డప్పు చప్పులతో, పూల వర్షం కురిపించి పెద్ద ఎత్తున స్వాగతం పలికిన కార్యకర్తలు....
-అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్...














**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

వరంగల్ నగరంలో బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ యొక్క ర్యాలీ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు మహిళల కోలాటాలతో డప్పు చప్పులతో కొనసాగింది. ఈ యొక్క ర్యాలీలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి,ఈటెల రాజేందర్ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ తామి మాట్లాడుతూ..ఈ దేశంలోనే దైవ భూమి ఐయినటువంటి ఉత్తరాఖండ్ నుండి వరంగల్ పార్లీమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ మద్దతు తెలియజేయడానికి ఇక్కడికి రావడం జరిగింది.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, ఆరూరి రమేష్ కి మద్దతు తెలియజేస్తు వీరిని ఆశీర్వదించడానికి ఇంతటి 45 డిగ్రీల ఎండలో ఇక్కడికి విచ్చేసిన మీ అందరికి నా హృదయపూర్వక స్వాగతం అభినందనలు.ఇక్కడ రెండు కిలోమీటర్ వరకు మండుటెండలో నిల్చున్న మీ అందరిని చూస్తుంటే ఆరూరి రమేష్ ఘన విజయంతో పార్లమెంట్ సభ్యులుగా గెలవడం ఖాయమని స్పష్టం అవుతుంది.మనందరికీ తెలుసు ప్రధామంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచంలో భారతదేశం గౌరవాన్ని పేరు ప్రఖ్యాతలు, ప్రతిష్టను పెంచారు.మోదీజీ ని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారు.నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తాం. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి. ఆరూరి రమేష్ ని అఖండ మెజారిటీతో గెలిపించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి వరంగల్ ఎంపీ స్థానంని బహుమతిగా అందించండి అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ తామీ అన్నారు.

**-తదనంతరం అరూరి రమేష్ మాట్లాడుతూ...**

నామినేషన్ పర్వం లో పెద్ద ఎత్తున దీవించడానికి వచ్చిన బిజెపి ఎమ్మార్పీఎస్ నాయకులకు శిరస్సు వంచి నమస్కారములు.నేను భూములు లాక్కున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి నిరూపించాలి. లేకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలి. రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలే.భూకబ్జాలపై నీ దగ్గర ఆధారాలుంటే తీసుకొని రా రేవంత్ రెడ్డి. నువ్వు నిరూపిస్తే నా ఆస్తి మొత్తం ప్రజలకు దానం చేస్తా.అజ్ఞానం, పరిపక్వతలేని భాషతో సీఎం రేవంత్ రెడ్డి మడికొండ సభలో మాట్లాడాడు.కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వడం తెలంగాణ ప్రజల దురదృష్టం.మోడీని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు.అబద్ధాలు, మోసాల పునాదులపై నువ్వు సీఎం అయ్యావు రేవంత్ రెడ్డి అది గుర్తుపెట్టుకో...వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తా అని చెయ్యని చేతగాని దద్దమ్మవు నీవు.ఇంకో సారి మోడీని విమర్శిస్తే నాలుక చీరుస్తా.ప్రపంచ మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ. నువ్వు కనీసం నీ పార్టీ నేతలు కూడా మెచ్చని వ్యక్తివి.వరంగల్ నగరానికి స్మార్ట్ సిటీ ఉదయ పథకం అమృత పథకం ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీది.కాజీపేట రైల్వే జంక్షన్ లో వేగన్ పరిశ్రమను ఇప్పటికే ఏర్పాటు చేశారు. గిరిజన యూనివర్సిటీ సమ్మక్క సారక్కగా నామకరణం చేసి మరీ ప్రారంభించాం.ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ, మైనారిటీలను బుజ్జగించే పార్టీలో ఉన్న నీవు హిందూ దేవుళ్లను కించపరిచే ఎంఐఎంతో అంట కాగుతూ బిజెపి ని విమర్శిస్తావా.మతం పేరుతో మైనార్టీల ఓట్లు అడిగే సంస్కృతి నీ కాంగ్రెస్ పార్టీదే అది గుర్తుపెట్టుకో రేవంత్ రెడ్డి.బుదవారం నువ్వు హైదరాబాద్ నుండి వరంగల్ కి వచ్చిన జాతీయ రహదారి నిర్మించింది నరేంద్ర మోడీ అని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి చెప్పే అబద్ధాలు విని మరోసారి మోసపోవడానికి వరంగల్ ప్రజలు సిద్ధంగా లేరు.10 సంవత్సరాల మోడీ పాలనలో దేశం అగ్రగామిగా ఉంది.50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యంనేను గెలిచిన తరువాత మామునూరు ఎయిర్ పోర్ట్ ను పునరుద్దరణకు కృషి చేస్తాను.గ్రేటర్ వరంగల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం కృషి చేస్తాను.కడియం శ్రీహరి టిడిపి కి, బిఆర్ ఎస్ కి వెన్ను పోటు పొడిచిండు.. అలాగే కాంగ్రెస్ కి కూడా పోడుస్తాడు.నా మీద కావాలని బట్టకాల్చి మీద వెయ్యాలని చూస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడు కడియం శ్రీహరి అని అన్నారు.నీలాగా అధికారం ఎటువైపు ఉంటే అటు వైపు వెళ్ళి ఇష్టం ఉన్నట్టు మాట్లాడే వాడిని కాదు నేను.రేవంత్ రెడ్డి ..కడియం శ్రీహరిని మీరే పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు కానీ ఇక్కడ ప్రజలందరికీ తెలిసిపోయింది కడియం ఒక నమ్మక ద్రోహి,అవకాశవాది అధికారం కోసం పరితపించే వ్యక్తి అందుకే మీ పార్టీలో చేరాడు.సిఎం కడియం శ్రీహరికి నిజాయితీ వలన తన కూతురుకి టికెట్ కేటాయించడం జరిగిందని చెప్పారు మరి నిజాయితీగా కాంగ్రెస్ పార్టీకోసం కష్ట పడ్తున్న నా మాదిగ బిడ్డలైన దొమ్మటీ సాంబయ్య,జన్ను పరంజ్యోతి,నమిండ శ్రీనివాస్ ల నిజాయితి మీకు కనపడలేదా??అందుకే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలరా నిండు మనస్సుతో నన్ను ఆశీర్వదించండి వరంగల్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసి దేశంలో మొదటి స్థానంలో ఉంచుతా...

**-ఈటెల రాజేందర్ మాట్లాడుతూ...**

అరూరి రమేష్ అదృష్టవంతుడు... ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు అంత కలిసి అరూరి రమేష్ బిజెపి లోకి వస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కళ్లబొల్లి మాటలు చెప్పి గద్దె ఎక్కింది.ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా మోడీ గారికి ఓటు వేస్తామని అంటున్నారు.ఈ సారి రాష్ట్రంలో బిజెపినే అత్యధిక సీట్లు వస్తాయి.కాంగ్రెస్ పార్టీ చార్జ్ షీట్ రిలిజ్ చేసింది... అస్సలు రిలీజ్ చెయ్యాల్సింది రేవంత్ రెడ్డి చార్జ్ షీట్.జమ్మూ కాశ్మీర్ లో బాంబుల మోతలు లేవు, మోడీ పాలనలో సస్యశ్యామలంగా ఉంది.రాముడి పుట్టిన అయోధ్య లో రామాలయం నిర్మించింది మోడీదేశంలో 4 కోట్ల ఇండ్లను కట్టి పేదలకు పంపిణీ చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వం.బిజెపి పాలనలో 2జి స్కాంలు, కోల్ స్కాంలు, లేవు. మళ్లీ కాంగ్రెస్ వస్తే అన్ని స్కాంలు ఉంటాయి.కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు మోడీ హవా నడుస్తోంది.రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ఆపి అక్కడ ఉన్న భారతీయ విద్యార్థులను దేశానికి తీసుకొని వచ్చిన చరిత్ర మోడీది అని ఈటెల రాజేందర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఈటెల రాజేందర్, మాజీఎంపీ గరికపాటిమోహనరావు,మార్తినేని ధర్మ రావు, గుజ్జుల ప్రేమేందర్, రావు పద్మ, గంటా రవి, నిషిధర్ రెడ్డి,ప్రదీప్ రావు, కీర్తి రెడ్డి, మురళీదర్ గౌడ్, ఎమ్ ఆర్ పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ లో గెలుపు బీఆర్ఎస్ దే

-రైతు బంధు ఏది...?
-కౌలు రైతులకు 15 వేలు ఏది..?
-రైతు కూలీలకు 12వేలు ఏది..?
-4వేల పెన్షన్ ఏది..?
-వడ్లకు 500 బోనస్ ఏది..?
-మహిళలకు 2500 ఆర్థిక సహాయం ఏది..?
-500 గ్యాస్ సబ్సిడీ ఏది..?
-200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఏది..?
-5లక్షల భరోసా కార్డు ఏది..?
-రెండు లక్షల రుణ మాఫీ ఏది..?
-తులం బంగారం ఏది..?
-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**తరంగాలు /నడికూడ:**

వరంగల్ పార్లమెంట్ లో జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం నడికుడ మండలం రామకృష్ణాపురం, కంఠాత్మకూరు, ధర్మారం, కౌకొండ, సర్వాపూర్, వెంకటేశ్వర్లపల్లి, నార్లాపూర్, చర్లపల్లి, ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాలలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి పారదర్శకంగా లబ్దిదారులకు చెరవేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది. నేడు బోగస్ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలుచేయలేదు. మళ్లీ లోక్ సభ ఎన్నికల్లో దేవుళ్ళ మీద ప్రమాణాలు చేస్తూ కొత్త డ్రామాలు కాంగ్రెస్ మొదలుపెట్టింది. సిఎం రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలు,హామీలు ప్రజలు మళ్ళీ నమ్మి మోసపోవడానికి సిద్దంగా లేరు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు. పార్టీ చేరికల మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపైన ప్రభుత్వానికి లేదు. మీకు ప్రజాపాలన పైన చిత్త శుద్ధి ఉంటే రైతు బంధు, కౌలు రైతులకు 15 వేలు, రైతు కూలీలకు 12వేలు, 4వేల పెన్షన్, వడ్లకు 500 బోనస్, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, 500 గ్యాస్ సబ్సిడీ, పూర్తి స్థాయిలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యార్థులకు 5లక్షల భరోసా కార్డు, రెండు లక్షల రుణ మాఫీ, తులం బంగారం ఇచ్చి చూపించండని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. వీరికంటే బిఆర్ఎస్ పాలనే మేలని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. వరంగల్ లో మచ్చలేని మనిషి బి ఆర్ యస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు జనజాతర బహిరంగ సభ విజయవంతం

**-ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాయిని రాజేందర్ రెడ్డి...**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

బుధవారం మడికొండలో ఈనాడు ఆఫీస్ ఎదురుగా ఉన్న మైదానంలో వరంగల్ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్న ఓరుగల్లు జనజాతర బహిరంగ సభను జయప్రదం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,పార్టీ శ్రేణులకు,కార్యకర్తలకు జిల్లా ప్రజలకు బహిరంగ సభ ను కవరేజ్ చేసిన ప్రింట్, ఫోటో ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.వరంగల్ మహా నగరాన్ని అన్ని రంగాల్లో హైదరాబాద్ తరహాలో అంతర్జాతీయ నగరంగా జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ముఖ్యమంత్రి వరంగల్ మహానగరంపై వరాలు ప్రకటించడంపై వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు,హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కి హన్మకొండ జిల్లా ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు

# కవితకు బెయిల్ కోసం మొక్కులు

## -కొండగట్టులో 116 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు



తరంగాలు-జగిత్యాల,
ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే 6వ తేదీకి వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెకు బెయిల్ రావాలని కోరుతూ కొండగట్టు ఆంజనేయ స్వామికి 116 కొబ్బరి కాయలు కొట్టారు. బోధన్‌కు చెందిన శేఖర్, శంకర్ కలిసి కొండగట్టు అంజన్నకు కొబ్బరికాయలు కొట్టి.. కవితకు బెయిల్ రావాలని ప్రార్థించారు.
రౌస్ అవెన్యూ కోర్టులో బుధవారం ఈడీ తరఫున జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపిస్తూ కోర్టు అనుమతితోనే నిందితులు అప్రూవర్లుగా మారారని,వారిని అనుమానించడం కోర్టు నిర్ణయాన్ని తప్పుబట్టడ మేనన్నారు. ఈడీ వాదనలపై రిజాయిండర్ లిఖితపూర్వకంగా ఇస్తామని కవిత తరఫు న్యాయవాది నితీశ్‌రాణా తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు బెయిల్ పిటిషన్‌పై మే 6న తీర్పు వెల్లడించనున్నట్టు తెలిపింది.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

## -ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభ్యం
## -విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు..!



తరంగాలు-హైదరాబాద్
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభించింది. పర్యావరణ అనుమతులను సిఫారసు చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన నిపుణుల కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో విద్యుత్ ఉత్పత్తి దిశగా అధికారులు అడుగులు వేసే అవకాశం ఉంది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో %ూూ% నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది. యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. పర్యావరణ అనుమతి కోసం తిరిగి టర్మ్ అండ్ రిఫరెన్స్ జారీ చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అనుమతులు వచ్చేవరకు ప్లాంట్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించింది. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. ప్రతిపాదనలను పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని అనుమతులు సూచించింది. ముఖ్యంగా ప్లాంట్ పరిసరాల్లో మూడు వరుసల్లో మొక్కలు 2024 జూన్ నాటికి నాటాలని ఆదేశించింది. సామాజిక బాధ్యత కింద పనులు చేపట్టేందుకు వంద కోట్లును కేటాయించాలని సూచించింది. థర్మల్ కేంద్రం నుంచి వెలువడే బూడిదను వంద శాతం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అనుమతుల్లో పేర్కొంది. ప్లాంట్ కు 10 కిలోమీటర్ల లోపు ఉండే స్థానికుల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఉచిత వైద్య సేవలు అందించాలని ఆదేశించింది.మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం పవర్ ప్లాంట్ నిర్మాణంపై విచారణకు ఆదేశించింది. థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాలపై జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి విచారణ జరుపుతున్నారు.

# ఎన్నికలో రోడ్ షోలో పాల్గొన్న హీరోయిన్ నేహా శర్మ



తరంగాలు-భాగల్‌పూర్,
ఇటీవల బీహార్ లో జరిగిన రోడ్ షోలో బాలీవుడ్ హీరోయిన్ నేహా శర్మ పాల్గొన్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఆమె రాజకీయాల్లోకి వస్తున్నారా ? అనే ఆలోచనలో పడ్డ ఆమె అభిమానులు చివరకు ఓ క్లారిటీకి వచ్చారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రికి మద్దతుగా రోడ్ షోలో పాల్గొన్నారని తెలుసుకున్నారు. అయితే, బీహార్ లోని భాగల్ పూర్ లోక్ సభ స్థానానికి ఫేజ్ 2లో ఎన్నికలు జరగనున్నాయి. నేహా శర్మ తండ్రి అజిత్ శర్మ కాంగ్రెస్ తరఫున ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. అటు జేడీయూ పార్టీ తరఫున అజయ్ కుమార్ మండల్ కూడా పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో నేహా శర్మ తండ్రి అజిత్ శర్మకు మద్దతుగా పలు రోడ్ షోలలో పాల్గొని తన తండ్రికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఓటర్లను కోరారు. ఇందుకు సంబంధించిన వీడియోలను తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేసింది. దీంతో అవి వైరల్ అయ్యాయి. ఆ వీడియోలో నేహా శర్మ ప్రజలకు అభివాదం చేస్తూ కనిపిస్తారు. లోక్ సభ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆమె రోడ్ షోలలో పాల్గొన్నారు. అయితే, ఈ రోడ్ షోలో నేహా శర్మను చూసేందుకు వేలాదిమంది యువతీ యువకులు, అభిమానులు, మద్దతుదారులు తరలివచ్చారు. ఈ క్రమంలో జనాన్ని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం చాలా శ్రమించాల్సి వచ్చింది. అయితే, భాగల్ పూర్ లో లోక్ సభ స్థానానికి పోటీ కీలకంగా మారింది. మరోవైపు గతంలో శర్మ రాజకీయాల్లోకి వస్తున్నారన్న ప్రచారం కూడా జరిగింది. అయితే, ఆమెకు సంబంధించిన వీడియోలను చూసిన తర్వాత ప్రస్తుతం ఆమె తన తండ్రికి ఎన్నికల్లో మద్దతుగా రోడ్ షోలో పాల్గొన్నారనేదిప్రజలకు అర్థమైపోయింది. అయితే, నేహా శర్మ క్రూక్ మరియు తుమ్ బిన్ 2 వంటి చిత్రాలలో నటించింది. పాత్రకు తగ్గట్టుగా నటించి ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో ఆమె రోడ్ షోలో పాల్గొనడంతో శర్మ రాజకీయాల్లోకి ఆరంగ్రేటం చేయబోతున్నారా అన్న సందేహం అభిమానుల్లో నెలకొని ఉండేది. కానీ, ఆమె ప్రస్తుతం తన నటనపైనే దృష్టిపెట్టినట్లు, ఇప్పుడైతే రాజకీయాల్లో చేరాలనే ఆలోచన తనకు లేదని ఆమె పేర్కొన్నారని సమాచారం.

# నర్వలో కాంగ్రెస్ కు షాక్

- బిజెపిలో చేరిన మక్తల్ నియోజకవర్గం నర్వ మండల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్
- అరుణ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి
- కాషాయ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన అరుణ



తరంగాలు-మక్తల్
పాలమూరులో అధికారం కాంగ్రెస్ కు ఊహించని షాక్ తగిలింది. బీజేపీ అభ్యర్థి అరుణ ఆధ్వర్యంలో బిజెపిలోకీ వలసలు జోరందుకున్నాయి. తాజాగా మక్తల్ నియోజకవర్గం నర్వ నర్వ మండల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి ఆయన అనుచరుడు బిజెపిలో చేరారు. వీరందరికి కాషాయ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానం పలికారు అరుణమ్మ.దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్న అరుణ.. మోదీ కుటుంబంలో చేరిన లక్ష్మి కాంత్ రెడ్డి, ఆయన అనుచరులు అజిత్ సింహ రెడ్డి అరుణ గెలుపే మా లక్ష్యంగా పని చేసి రామరాజ్య స్థాపనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లక్ష్మీకాంత్ రెడ్డి చేరికతో బీజేపీ మరింత బలపడింది అన్నారు

# కాషాయ మయమైన నాగర్ కర్నూల్ గడ్డ



తరంగాలు-నాగర్ కర్నూల్
ఆశేష జనవాహిని మధ్య నేడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ "విజయీభవ"నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ:నాగర్ కర్నూల్ పార్లమెంట్ విజయం తథ్యం అని చెప్పారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సీట్ బీజేపీ పార్టీ గెలుస్తుంది అని భరత్ ప్రసాద్ ప్రజలందరి ఆశీర్వాదం తో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో విజయం సాధించబోతున్నారని తెలిపారు బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి గ మాట్లాడుతూ: భరత్ ప్రసాద్ ని గెలిపించుకుని పార్లమెంటు అభివృద్ధికి బాటలు వెయ్యాలన్నారు. అవినీతి నిర్మూలన, కుటుంబ పాలన నిర్మూలన, నూతన విద్యా విధానం అమలు చేయడం జరిగిందన్నారు. బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ... భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం కీలకమని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలు ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే అంబేద్కర్ సాక్షిగా పార్లమెంట్లో మాట్లాడి మోడీ సహకారంతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ రాములు , జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, కట్టా సుధాకర్ రెడ్డి , సుధాకర్ రావు, రఘునందన్ రెడ్డి, దిలీప్ ఆచారి, నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# మే9 హైదరాబాద్‌లో జీరో షాడో డే



తరంగాలు-హైదరాబాద్,
హైదరాబాద్ వాసులు మే 9వ తేదీన తమ నీడలు కనుమరుగయ్యే అసాధారణ సంఘటనను అనుభవించనున్నారు! 'జీరో షాడో డే'గా పిలువబడే ఈ విశిష్ట దృగ్విషయం మధ్యాహ్నం 12:12 నుండి 12:19 గంటల మధ్య జరుగుతుంది. ఈ సమయంలో, సూర్యుడు నేరుగా మధ్యాహ్న సమయంలో తలపైకి ఉంటుంది, దీని వలన నిలువు వస్తువుల నీడలు కనిపించవు. నీ నీడలా వెంటాడుతా.. అంటుంటారు. ఎప్పుడూ మన వెంటే ఉండే నీడలా నన్ను ఫాలో అవుతాను అనే ఉద్దేశంలో మాట్లాడుతుంటారు. సాధారణంగా మధ్యాహ్నం వరకు వెస్ట్ సైడ్, మధ్యాహ్నం తర్వాత ఈస్ట్ సైడ్ లో నీడ కనిపిస్తుంది. మిట్టమధ్యాహ్నం 12 గంటలకు సూర్యుడు నడినెత్తికొచ్చినప్పుడు నిటారుగా ఉన్నా ఎంతో కొంత నీడ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ఏడాదిలో రెండు సార్లు మన నీడ మనల్ని విడిచి వెళ్లిపోతుంది. దీనికి కారణంగా భూమి, సూర్యుడు 90 డిగ్రీల పొజిషన్ లోకి రావడమని ఖగోళ శాస్త్రవేత్తలు అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రదేశాలు మే నెలలో దీనిని అనుభవిస్తారని పేర్కొన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ ప్రకారం, సూర్యుని స్థానం ఏడాది పొడవునా మారుతూ ఉంటుంది. ఇది ప్రతిరోజూ సరిగ్గా తూర్పున పెరగదు లేదా సరిగ్గా పశ్చిమాన సెట్ చేయబడదు మరియు మధ్యాహ్న సమయంలో దాని ఎత్తు కాలక్రమేణా మారుతుంది. జీరో షాడో డే ఈ ఖగోళ దృగ్విషయాలను చర్యలో గమనించడానికి మనోహరమైన అవకాశాన్ని అందిస్తుంది.

# ఏపీలో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

## -రాష్ట్ర వ్యాప్తంగా 731 నామినేషన్లు దాఖలు



తరంగాలు-అమరావతి,
రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగిసింది. గురువారం మధ్యాహ్నం 3 గంటలతో లోక్ సభ, అసెంబ్లీ నియోజకవర్గాలకు నామినేషన్ గడువు ముగిసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. చిన్న చిన్న ఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలోని 25 లోక్ సభ స్థానాలకు గాను 731 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలకు గాను 4,210 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లకు ఉపసంహరణకు అవకాశం ఉంది. కాగా, రేపటి నుంచి మూడు రోజుల పాటు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగనుంది. అయితే మే 13న ఒకే విడతలో రాష్ట్రవ్యాప్తంగా లోక్ సభ, అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అయితే జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు ఈసీ అధికారికంగా వెల్లడించనుంది.

## మండల సర్వసభ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే



**తరంగాలు-చారగొండ**

చారగొండ మండల సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎంపీపీ అధ్యక్షత వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాడిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరు కావడం జరిగింది.వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్యను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా చూడాలని అలాగే గ్రామీణ ఉపాధి పనులను ప్రజలకు ఉపాధి చూపించాలని అధికారులను ఆదేశించడం జరిగింది... వివిధ శాఖల అధికారులను ఏ సమస్యలు ఉన్న ప్రజలను ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చారకొండ మండల ఎంపీడీవో, మరియు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, పాల్గొనడం జరిగింది..

# హైదరాబాద్ మాధవీలత ఆస్తులు 218 కోట్లు

**-నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి 32కోట్లు**
**-నామినేషన్లలో ఆస్తుల వివరాల వెల్లడి**



**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్రంలో నామినేషన్ల పక్రియ నేటితో ముగియనుండడంతో నామినేషన్ల జోరు అందుకుంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఇప్పటికే తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు వారు సమర్పించిన అఫిడవిట్లలో ఆస్తులు, అప్పుల వివరాలను కూడా వెల్లడించారు. ఇక హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతతన కుటుంబ చర, స్థిరాస్తుల విలువ రూ.218 కోట్లుగా వెల్లడించారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి మాధవీలత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్ ప్రకారం.. తన కుటుంబ చరాస్తుల విలువ రూ. 165.46 కోట్లు కాగా, స్థిరాస్తుల విలువ రూ. 55.92 కోట్లుగా వెల్లడించారు. మొత్తం రూ.27.03 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. విరించి లిమిటెడ్, వినో బయోటెక్‌లలో తన పేరిట రూ.8.92 కోట్ల విలువైన షేర్లు, తన భర్త కొంపెల్ల విశ్వనాథ్ పేరిట రూ.56.19 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్‌లిస్టెడ్ కంపెనీలైన గజ్వేల్ డెవలపర్స్, పీకేఐ సొల్యూషన్స్, విరా సిస్టమ్స్‌లలో తన పేరిట రూ.16.27 కోట్ల షేర్లు, తన భర్త పేరిట రూ.29.56 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు అఫిడవిట్‌లో పొందుపరిచారు. ఇక మొత్తం ఇద్దరి పేరిట 5 కిలోల బంగారం ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో 3.9 కిలోలు తన పేరుమీద కాగా, 1.11 కిలోల బంగారు ఆభరణాలు తన భర్త పేరిట ఉన్నట్లు వివరించారు. అయితే, సొంతంగా ఎలాంటి వ్యవసాయ భూములు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం. తనపై ఒక క్రిమినల్ కేసు కూడా ఉన్నట్లు మాధవీలత తన ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించారు. ఇక తాను పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసినట్లు పేర్కొన్నారు. ఇకపోతే మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఆయన పార్టీ సీనియర్ నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అఫిడవిట్‌లో తన పేరుతో రూ.32.04 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో ఆయన పేరున రూ.24,84,20,025 ఆస్తులు ఉండగా, తన భార్య పేరున రూ.7,20,03,724 ఆస్తులు ఉన్నట్లు చూపించారు. వివిధ బ్యాంకుల నుంచి రూ.17,41,50,500 అప్పుగా తీసుకున్నానని, భార్య పేరున రూ.25.29 లక్షలు అప్పులు ఉన్నట్లు తెలిపారు. కాగా, నల్లగొండ స్థానం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ హోరాహోరీగా పోరాడుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి నల్లగొండ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి పోటీచేస్తున్నారు.

## పులివెందులలో
# నామినేషన్ వేసిన జగన్

**-జై జగన్ నినాదాలతో మార్మోగిన పులివెందుల**
**-పసుపుమూకలతో చేతులు కలిపిన చెల్లెమ్మలు**
**-కుట్రలు చేసిన వారితో చేతులు కలిపిన వారు వారసులా?**
**-చెల్లెళ్లపై ఘాటుగా విమర్శలు చేసిన సిఎం జగన్**



**తరంగాలు-కడప,**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం పులివెందులలోని మినీ సెక్రటేరియట్‌లోని ఆర్వో ఆఫీస్‌లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. సీఎంతో కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఉన్నారు. అంతకుముందు ఆయన స్థానిక సీఎస్ఐ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. చంద్రబాబు కుట్రలను ఎండగట్టిన జగన్.. పులివెందుల తన ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతలపై విమర్శలు సంధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం జగన్ పర్యటన సందర్భంగా పులివెందుల జై జగన్ నినాదాలతో మార్మోగిపోయింది. స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ.. పులివెందుల నా ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. అదే సమయంలో చంద్రబాబు అండ్ కో కుట్రలను జగన్ ఎండగట్టారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతపై జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన చిన్నాన్న వివేకాను చంపిన వాళ్ళెవరో ప్రజలకు తెలుసని, అవినాష్ రెడ్డి జీవితాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. దివంగత వైఎస్సార్‌పై కుట్రలు చేసిన వారితో తన చెల్లెమ్మలు చేతులు కలపడం దుర్మార్గమని, ప్రజలు ఈ చెడిపోయిన రాజకీయాల్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. కష్టకాలంలోనూ పులివెందుల తనకు అండగా నిలిచిందని, నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ కలను త్వరలోనే సాకారం చేస్తానని చెప్పారు. వైఎస్ వివేక హత్య కేసులో తనపై తన పార్టీ అభ్యర్థి అవినాష్‌పై వస్తున్న ఆరోపణలపై స్పందించారు. ఈ కేసులో అవినాష్ ఎలాంటి తప్పు చేయలేదని నమ్మాను కాబట్టే ఆయనకు టికెట్ ఇచ్చానని స్పష్టం చేశారు. ఈ కేసులో అవినాష్ ప్రమేయం ఉందన్న సునీత, షర్మిల కామెంట్స్‌కు పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. పసుపు మూకలతో చెల్లెమ్మలు చేతులు కలపారని ఆరోపించారు. తనను నేరుగా ఎదుర్కోలేక అంతా కలిసి ఒక్కసారి దాడి చేస్తున్నారని వాపోయారు. అందుకే వివేక హత్య కేసును తెరపైకి తీసుకొచ్చి అవినాష్‌ను టాగ్గ్÷ట్ చేశారని అన్నారు. అవినాష్‌ను నాశనం చేయాలని రాజకీయాల నుంచి ఎలిమినేట్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ అవాక్కులు పేలుతున్నారని విమర్శించారు జగన్. అలాంటి సంస్కృతి తమకు లేదన్నారు జగన్. మంచి చేయడం మంచికి అండగా నిలబడటమే తెలుసున్నారు. నాలుగు దశాబ్దాలుగా టీడీపీ అక్రమాలను ఎదుర్కొంటి ఈ పులివెందుల బిడ్డలే అన్నారు. పులివెందుల అంటే అభివృద్ధికి, నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిని అభివృద్ధిని మరో రెండు అడుగులు ముందుకే తీసుకెళ్లామన్నారు. అలాంటి పులివెందులలో వైఎస్, జగన్ ముద్రలేకుండా చేయాలని కొందరు కుట్ర పన్నారన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి యత్నిస్తున్నారని అన్నారు. వారి కుట్రలో భాగంగానే కొందురు వైఎస్ వారసులమని ముందుకొస్తున్నారని సునీత, షర్మిలను ఉద్దేశించి విమర్శించారు.

## సలేశ్వరంలో భక్తురాలికి సహాయం చేసిన పోలీస్



**తరంగాలు-అచ్చంపేట**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న రామ దాస్ కానిస్టేబుల్. ఇతని పేరు తెలియని వారే ఉండరు జిల్లాలో పోలీసు అధికారులకు దొంగతనాలు. మరియు మర్డర్లు లాంటి కేసులలో దొంగలను పట్టుకోవడంలో ముందు వరుసలో రాందాస్ ఇలాంటి వారినైనా ఎక్కడ ఉన్న వారిని చేదించడంలో పట్టు ఉన్న కానిస్టేబుల్ రాందాస్ ఇతను 2007 బెటాలియన్ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ 2012 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికై ఉప్పునుంతల పేస్ట్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు ప్రస్తుతం అచ్చంపేట పోలీస్ కి అటాచ్ చేశారు ఇతనికి లింగాల మండలం సలేశ్వరం మూడు రోజులు నిర్వహించేజాతరలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కానిస్ స్టెప్పులుగా బాధ్యతలు అప్పచెప్పారు ఉన్నతాధికారులు ఈ క్రమంలో 75 సంవత్సరాలు వయస్సు ఉన్న మహిళ సలేశ్వరం జాతరకు వెళ్లి దైవదర్శనం అనంతరం పైకి రాలేక ఎలా వెళ్లాలి అని ఆలోచిస్తూ నీరసంగా కూర్చున్న ఆ మహిళను చూసి చెల్లించి అచ్చంపేట సీఐ పర్మిషన్తో కానిస్టేబుల్ రాందాస్ తన రెండు భుజాలపై ఆమెను ఎత్తుకొని కొండచెర్ల మధ్యలో నుండి దాదాపు పది కిలోమీటర్లు సురక్షితంగా ఆమెని పైకి తీసుకువచ్చారు అతనిని చూసినా ప్రతి ఒక్కరు సలేశ్వరం జాతరలో కనీసం రాందాస్ కి అభినందనలు తెలిపారు ఇలాంటివి ఎన్నో రకాల ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజల మనలను అధికారులతో అవార్డ్స్ ని అందుకున్న ఘనత రాందాస్ కానిస్టేబుల్ కి మాత్రమే దక్కింది

## కాంగ్రెస్ లో చేరిన కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేతలు

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**




దేశంలో బిజెపి చేస్తున్న అరాచక అవినీతి పాలనను తరిమికొట్టాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆశాభావం వ్యక్తం చేస్తూ గురువారం రోజు హైదరాబాదులోని గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేతలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాకతీయ యూనివర్సిటీ జేఏసీ సీనియర్ నాయకులు డాక్టర్ దేవోజి నాయక్, కేయు జేఏసీ అధ్యక్షులు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేతలు తాళ్లపల్లి నరేష్ గౌడ్, భూక్యా రమేష్ నాయక్,మాలోతు వెంకన్న మరియు గిరిజన రాష్ట్ర నేతలు అజ్మీరా వెంకట్,బానోత్ సునీల్ నాయక్,తిరుపతి నాయక్, భూక్య రవి రాథోడ్ తదితరులు ఉన్నారు.

## ఒక్కరోజులోనే
# ఆరుగురు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య

**-పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపం**
**-ఫెయిలవుతాననే భయంతో మరో విద్యార్థిని ఆత్మహత్య**
**-తెలంగాణలో పలు చోట్ల విషాద ఘటనలు**

**తరంగాలు-హైదరాబాద్**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు బుధవారం విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపంతో కేవలం ఒక్కరోజులోనే ఆరుగురు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మరొక విద్యార్థిని ఫెయిలవుతాననే భయంతో ఇంకొక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో విద్యార్థుల కుటుంబాల్లో అంతులేని విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూర్‌కు చెందిన సాయితేజ గౌడ్ (17) అనే విద్యార్థి, హైదరాబాద్ అత్తాపూర్‌కు చెందిన హరిణి అనే విద్యార్థిని, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్, మంచిర్యాల జిల్లా దొరగారిపల్లెకు చెందిన గట్టిక తేజస్విని, ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన



వాగదాని వైశాలి, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన చిప్పా భార్గవి.. వారి వారి ఇళ్లలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పతూరు గ్రామానికి చెందిన శ్రీజ ఒకేషనల్ ఫస్టియర్ పరీక్షలు రాసింది. నిన్న వచ్చన ఫలితాల్లో ఫెయిల్ అవుతానేమోనని, ఫెయిల్ అయితే అందరి ముందు అవమానం ఎదుర్కోవాల్సి వస్తుందేమోననే భయంతో ఫలితాలకు మందు రోజు.. అంటే మంగళవారం రాత్రి పురుగుల మందు తాగింది.


తరంగాలు
Tharangalu Daily News Paper

## పాలమూరులో బీజేవైఎం కార్యకర్తల సమావేశం



తరంగాలు-పాలమూరు
ఈరోజు పాలమూరు జిల్లా బీజేవైఎం పిలుపుమేరకు గోనయోను ఆహ్వానించడం జరిగింది గోనయో ఘవోమే ఉర్జా నరేంద్ర మోదీ ,యోగి అదిత్యనాధ్ శక్తి బృందం కార్యకర్తలను అరుణ కూతురు స్నిగ్ధ సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ గోనయో స్వచ్ఛందంగా చేసే కార్యక్రమాలు యువతకు ఆదర్శవంతంగా నిలుస్తున్న గౌనాయో బృందాన్ని మా అందరి తరపున అభినందిస్తున్నాము మన పాలమూరు జిల్లాలో ప్రారంభించడం చాలా సంతోషకరమని అదే విధంగా ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేసి యువతను మంచి దారిలో ప్రోత్సహిస్తూ దేశానికి ధర్మానికి మరిన్ని సేవలు అందించాలని హర్షం వ్యక్తం చేస్తూ గోనయో కార్యకర్తలు గౌనయో వ్యవస్థాపకులు ప్రశాంత్ చారి,హన్మగళ్ళ బాల్ రాజ్, రవీందర్, శ్రీధర్,ఆకాష్,అరుణ్, లను సత్కరించి ఘనంగా అభినందించారు ఈ కార్యక్రమంలో అభ్యర్థి అరుణ కూతురు స్నిగ్ధ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం, కారు, లారీ దగ్ధం



తరంగాలు-సంగారెడ్డి జిల్లా
ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు పై ఎగ్జిట్ 3 వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.రింగ్ రోడ్డు పైన ప్రయాణిస్తున్న లారీని వెనుకనుంచి ఢీ కొట్టిన కారు. ఒక్కసారిగా అకస్మాత్తుగా చెలరేగిన మంటలు..మంటల్లో పూర్తిగా దగ్ధమైన కారు, లారీకి అంటుకున్న మంటలు.కారులో ఇద్దరూ సజీవ దహనం అయినట్టు సమాచారం.మేడ్చల్ నుండి శంషాబాద్ వెళ్లే రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ఘ టన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది.పూర్తిగా దగ్ధమైన కారు..కారు నెంబర్ ను గుర్తించే పనిలో ఉన్న పోలీసులు.

## వనపర్తి లో ప్రపంచ మలేరియా వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

### - జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాసులు



తరంగాలు-వనపర్తి
ప్రపంచ మలేరియా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీ ని డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా, దోమ కాటు గురి కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పనిచేద్దామన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని సూ చించారు. వారంలో ఒకరోజు ను డ్రై డేగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ కుమారస్వామి, సిహెచ్ఓ శ్రీనివాస్ జి, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ మధు, బాలస్వామి, ఎంపీహెచ్వో చంద్రయ్య, సూపర్వైజర్ మహేష్, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీని ఎన్నికల్లో ఓడిద్దాం

### - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్



తరంగాలు-కుతుబుల్లాపూర్
138 వ మేడే సందర్భంగా కుత్బుల్లాపూర్ ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులతో కలిసి మేడే పోస్టర్ ను షాపూర్ నగర్ కార్యాలయంలో విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను బీజేపీ అధికారంలోకి వచ్చాక వాటిని తీసివేసి కొత్త చట్టాలు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాసి బడా పెట్టుబడిదారులకు లాభం చేకూరుస్తుందని కావున రాబోవు ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టడానికి మేడే స్ఫూర్తితో కార్మికులు పనిచేయాలని కోరారు. పెట్టుబడిదారులకేమో బీజేపీ ప్రభుత్వం టాక్స్ తగ్గించి,ప్రజల పై టాక్స్ పెంచి డబ్బులు వసూళ్లు చేసి పెట్టుబడిదారులకు రుణమాఫీ చేస్తుందని అదే పేద ప్రజలకు ఇచ్చే సబ్సిడీని మాత్రం ఉచితాలు అంటూ తీసివేస్తున్నారని విమర్శించారు. గతంలో 8 గంటల పనిదినాలు ఉంటే బీజేపీ వచ్చాక 12 గంటల పనిదినాలు అయ్యాయని, కార్మికులకు గతంలో ఇచ్చిన పెన్షన్ స్కీం ను తొలగించి కార్మికులకు అన్యాయం చేసే కొత్త పెన్షన్ స్కీం ను తెచ్చారని,ఈ ఎస్ ఐ లో మందులు దొరకట్లేదని, ఉద్యోగులు దాచుకున్న సొమ్మును కూడా ఇవట్లేదని కావున వీటన్నిటిని కార్మికులకు తెలియచేసే విదంగా కార్మిక సంఘాల నాయకులు మేడే ను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,సీపీఐ బాచుపల్లి కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు నగప్ప, దేవేంద్రప్రసాద్, వెంకటేష్, సుంకిరెడ్డి, చంద్రమౌళి ,సామెల్, రవి ,బాలాజీ, కుమార్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలి

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలి.మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టాలి.గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అధ్యక్షతన కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ మాట్లాడుతూ ఈ సంవత్సరం మలేరియా దినోత్సవ నినాదం మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడం ద్వారా 2030 వరకు 90% మలేరియా కేసులను నిర్మూలించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యాన్ని నిర్దేశించింది. తదనుగుణంగా వరంగల్ జిల్లాలో మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టాలని రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుండే వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో ఇంటింటి సర్వే చేపట్టాలని తెలిపారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలని, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.అదేవిధంగా మలేరియా వ్యాధి నిర్మూలనలో భాగంగా జిల్లాలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 20 గ్రామాలలో ముందస్తు జ్వర పీడిత సర్వే చేపట్టడం జరుగుతుందని, తద్వారా మలేరియా వ్యాధి లక్షణాలు లేని వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించడం ద్వారా ఇతరులకు సోకకుండా నివారించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో, పట్టణ పరిధిలో ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అసిస్టెంట్ మలేరియా అధికారి మాడిశెట్టి శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ యశస్విని, డెమో అనిల్, విజయేంద్ర కుమార్, పాలకుర్తి సదానందం, మధుకర్, రాజశేఖర్, చక్రపాణి, కుమార స్వామి, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




తరంగాలు-సూర్యాపేట,
శుభకార్యానికి వెళ్తుండగా సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొని ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం సమీపంలో జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనక నుంచి కారు బలంగా ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఓ చిన్నారితో సహా ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ఎల్ గోవిందాపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులు కారులో హైదరాబాద్ నుంచి విజయవాడకు పయనమయ్యారు. విజయవాడ సమీపంలో ఉన్న గుణదలలోని టెంపుల్ లో చిన్నారికి చెవులు కుట్టించేందుకు బయలుదేరారు. కారులో మొత్తం పది మంది ప్రయాణిస్తున్నారు. కోదాడ పట్టణ సమీపంలోని దుర్గాపురంలో అప్పటికే బ్రేక్ డౌన్ అయి లారీ ఆగిపోయింది. దీన్ని గమనించని కారు వేగంగా వచ్చి, ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. దీంతో ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉంది. తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు చిన్నారులు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో కారులో ఎనిమిది మంది ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆరుగురు ఘటనాస్థంలోనే చనిపోగా, గాయపడిన ఇద్దరిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతులలను ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ఎల్ గోవిందపురం చెందిన వారుగా గుర్తించారు. ఒకరు కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారని, హైదరాబాద్ నుండి విజయవాడ గుణదల దేవాలయంలో పాపకు చెవులు కుట్టించేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన వారిని మాణిక్యమ్మ, చందద్రావు, కృష్ణంరాజు స్వర్ణ, శ్రీకాంత్, లాస్యగా నిర్ధారించారు. గాయపడ్డ వారిలో నాగమణి అనే మహిళ పరిస్థితి విషమంగా ఉంది. ఘటనాస్థలికి చేరుకొని పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం ధాటికి కారు లారీ కిందకు వెళ్లిపోయింది. లారీ వెనుక భాగంలో ఇరుక్కున్న కారును బయటికి తీసేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. బయటకు తీసిన మృతదేహాలను పోలీసులు పోస్టుమార్టం కోసం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఆగి ఉన్న లారీని గమనించకుండా వేగంగా కారు ఢీ కొట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. జాతీయ రహదారిపై ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు చెబుతున్నారు. బ్లాక్ స్పాట్స్ లను గుర్తించడంతోపాటు స్పీడ్ గనులను కూడా ఏర్పాటు చేస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెడ్డే చెప్పారు.

# గోట్ సినిమా కోసం శ్రీలీలకు ఆఫర్ ?




దర్శకుడు వెంకట్ ప్రభు సినిమాలకు ఓ ప్రత్యేకత ఉంటుంది. టెక్నికల్‌గా హైలో ఉంటుంది. స్క్రీన్ మొత్తం నటీనటులు కనిపిస్తారు. విజయ్‌తో ఆయన తెరకెక్కిస్తున్న గోట్ చిత్రంలోనూ ఇవి కొనసాగుతున్నాయని టీమ్ చెబుతోంది. ఈ చిత్రం తర్వాత తన 69వ చిత్రం చేసి విజయ్ నటనకు స్వస్తి పలకనున్నారనే టాక్ కొంతకాలంగా వినిపిస్తోంది.వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్‌జీ, మైక్ మోహన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ వర్గాల నుంచి సమాచారం. అయితే ఈ చిత్రం గురించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇందులో ఓ పత్యేక పాత్రలో త్రిష తళుక్కుమన బోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడా స్పెషల్ అప్పీరియన్స్‌ను ఇవ్వడానికి టాలీవుడ్ క్రేజీ నటి శ్రీలీలతోచర్చలు జరుగుతున్నట్లు మరో వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. అంతే కాదు. ఇందులో శ్రీ లీలకు ప్రత్యేకంగా ఒక పాట కూడా ఉందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. ఇదే నిజం అయితే శ్రీలీల కోలీవుడ్ ఎంట్రీ చిత్రం గోట్ అవుతుంది. అలాగే తమిళ స్టార్ అజిత్‌తో జత కట్టడానికి రెడీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# రామాయణం కోసం శ్రమిస్తున్న రణ్‌బీర్




యానిమల్’తో సూపర్ హిట్ అందుకున్న రణ్‌బీర్ కపూర్ తర్వాత సినిమా కోసం సిద్ధమవుతున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ వ్యయంతో రూపొందించనున్న ’రామాయణ’లో ఆయన లుక్ కోసం జిమ్‌లో శ్రమిస్తున్నారు. ఎంతోమంది సెలబ్రిటీల వ్యక్తిగత ట్రైనర్ శివోహం.. ’యానిమల్’ నుంచి ’రామాయణ’ వరకు రణ్‌బీర్ ఎంతో చమటోడ్చినట్లు రాసుకొచ్చారు. ’మూడు సంవత్సరాల నుంచి రణ్‌బీర్ ఎంతో కష్టపడుతున్నారు. జీవితంలో షార్ట్‌కట్‌లు తీసుకోవడం వల్ల సాధించేదేమీ లేదు. మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి తగిన ప్రణాళిక అవసరం. ఆయన సంకల్పం చాలా గొప్పది. మీతో ఇన్నేళ్ల నా ప్రయాణం మర్చిపోలేని జ్ఞాపకాలను ఇచ్చింది. తదుపరి బ్లాక్‌బస్టర్‌కు ముందుగానే శుభాకాంక్షలు’ అని రాసుకొచ్చారు. ’యానిమల్’ లుక్‌ను కొత్త ఫొటోతో పోలుస్తూ ఒక ఇమేజ్‌ను షేర్ చేశారు. దీనికి ’రామాయణ ది ఫిల్మ్’ అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ లుక్ అదిరిపోయిందంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. ఇటీవలే రణ్‌బీర్ విలువిద్య నేర్చుకుంటున్న ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ చిత్రం కోసం ఆయన కొన్ని రోజుల పాటు మాంసాహారం, మద్యపానం మానేశారు. భారీ తారాగణంతో నిర్మిస్తున్న ’రామాయణ’ అప్‌డేట్స్ కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొన్ని నెలల పాటు ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకొన్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ముంబయిలోని ఓ స్టూడియోలో చిత్రీకరణ మొదలైంది. ఇందులోని నటీనటులు లుక్‌లు లీక్ కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కు అప్పగించినట్లు సమాచారం. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. తొలి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారు.



# సుహాస్ క్రేజ్‌కు సలార్ మేకర్స్ ఇంప్రెస్..

టాలీవుడ్ యువ హీరో సుహాస్ చివరగా శ్రీరంగనీతులు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. ఈ మూవీ ఆడియెన్స్‌ను ఇంప్రెస్ చేయడంలో విఫలమయ్యింది. కాగా ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం ప్రసన్నవదనం . మే 3న విడుదల కానుంది. అర్జున్ వైకే డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర వార్త ఒకటి తెరపైకి వచ్చింది సలార్ ప్రాంఛైజీని తెరకెక్కిస్తున్న హొంబలే ఫిలిమ్స్ బ్యానర్ సుహాస్ సినిమా పంపిణీ హక్కులు కొనుగోలు చేసిందన్న న్యూస్ ఇప్పుడు టాలీవుడ్ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. కర్ణాటక ప్రాంత పంపిణీ హక్కులను హొంబలే ఫిలిమ్స్ సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తోంది. చిన్న చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించి లీడ్ హీరోగా కలర్‌ఫొటో సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు సుహాస్. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు. లీడింగ్ బ్యానర్లు పంపిణీ హక్కులను ప్రసన్నవదనం సొంతం చేసుకోవడంతో ఇప్పుడు సుహాస్ సినిమాకు ఏ స్థాయిలో క్రేజ్ పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్, నందు, వివా హర్ష, నితిన్ ప్రసన్న, సాయి శ్వేత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మణికంఠ, ప్రసాద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. విజయ్ బల్గానిన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సుహాస్ మరోవైపు రామ్ పసుపులేటి దర్శకత్వంలో నటిస్తున్న ఆనందరావ్ అడ్వంచర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది.

# షాహిద్‌కు పెద్ద ఫ్యాన్‌ను.. మృణాల్ ఠాకూర్



షాహిద్ కపూర్ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం ’జెర్సీ’. నాని కథానాయకుడి గా తెలుగులో వచ్చిన ’జెర్సీ’ రీమేక్‌గా రూపొందింది. ఇందులో షాహిద్ సరసన మృణాల్ ఠాకూర్ నటించారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆ సినిమాలోని ఓ సన్నివేశాన్ని గుర్తుచేసుకున్నారు. ’నేను షాహిద్ కపూర్‌కు అభిమానిని. ఆయనతో కలిసి నటించే అవకాశం రాగానే వెంటనే ఓకే చెప్పాను. మొదటిరోజు షూటింగ్‌లో ఆయన నవ్వు చూస్తూ చాలాసేపు అలానే ఉండిపోయా. మీ నవ్వు తెరపై ఎలా ఉందో నిజంగా కూడా అలాగే ఉందని చెప్పాను. ఆయనతో నటించిన రోజులను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. మంచి కో-స్టార్. అంతపెద్ద స్టార్‌తో నటించాలంటే మొదట ఇబ్బందిగా అనిపించింది. వారం తర్వాత అలవాటుపడ్డాను. ఆ సినిమాలో ఒక సన్నివేశంలో నటించాలంటే చాలా భయపడ్డాను. అందులో షాహిద్ కపూర్‌ను కొట్టే సన్నివేశం చాలా కఠినమైనది. నేను నిదానంగా కొడతాను.. మీరు ఎడిట్ చేసుకోండి అని సూచించాను. దానికి దర్శకుడు అంగీకరించలేదు. ఈ సీన్‌కు షాహిద్ చాలా సపోర్ట్ చేశారు. ’మీ మాజీ బాయ్‌ఫ్రెండ్‌ను గుర్తుచేసుకుని నన్ను చెంపదెబ్బ కొట్టండి’ అని సరదాగా చెప్పారు. ఆ సన్నివేశాన్ని కేవలం రెండు కెమెరాలతో చిత్రీకరించారు. మూడు గంటల సమయం పట్టింది’ అని గుర్తుచేసుకున్నారు. ఇక మృణాల్ తనకు వచ్చిన అవకాశాల గురించి ఇటీవల మాట్లాడారు. తనను తాను నిరూపించుకొనే అవకాశాల కోసం ఎదురుచూసినట్లు చెప్పారు. తల్లి, అక్క పాత్రలు పోషించాల్సి వచ్చినా భయపడనన్నారు. సంవత్సరానికి 5 సినిమాల్లో నటించాలనే కోరికేం లేదని.. చేసిన ఒక్క చిత్రమైనా ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తిండిపోతే చాలన్నారు. తాజాగా విజయ్ దేవరకొండతో కలిసి ’ఫ్యామిలీస్టార్’తో సందడి చేసిన మృణాల్ ప్రస్తుతం బాలీవుడ్‌లో ఒక సినిమా చేస్తున్నారు.



# వాణిజ్య ప్రకటనలతో మహేశ్ బాబు బిజీ

సూపర్‌స్టార్ మహేష్ సినిమాలు చేస్తూనే మరోపక్క వాణిజ్య ప్రకటనలు, వ్యాపారాలతోనూ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన హైదరాబాద్‌లో ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబి సినిమాస్ పేరుతో మల్టీప్లెక్స్‌ని నిర్వహిస్తున్నారు. ఏషియన్ మహేష్ బాబు మల్టీప్లెక్స్ అనగానే ఒక ల్యాండ్ మార్క్ అయిపోయింది. ఇప్పుడు మహేష్ బాబు తన బిజినెస్‌ని మరింత పెంచుతున్నారు. మరోసారి ఏషియన్ సంస్థతో కలిసి ఇదే ఏఎంబి పేరుతో బెంగళూరులో మల్టీప్లెక్స్ మొదలు పెట్టబోతున్నారు. ఇక ఈ మల్టీప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏషియన్ సంస్థ ఒక అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఈ పూజా కార్యక్రమాలలో ఏషియన్ సంస్థ చీఫ్ సునీల్ నారంగ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు, కన్నడ నిర్మాత రాక్‌లైన వెంకటేష్ ఉన్నాయి. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే మహేష్‌బాబు కుటుంబ సభ్యులు ఎవరూ ఈ వేడుకలో పాల్గొనలేదు. ’నమ్మ బెంగళూరు ఆట చూస్తావా? మీ అభిమాన ఎఎంబీ సినిమాస్ ఇప్పుడు బెంగళూరులో అడుగుపెట్టబోతోంది. నేడే పూజా కార్యక్రమాలు జరిగాయి‘ అని ఎఎంబీ సినిమాలో అధికారిక ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన పోస్ట్‌కు మహేష్ రీపోస్ట్ చేశారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**